## జాలగూడలో విద్యుత్ సమస్యపై ఎఈ వినతి పత్రం



**చేవెళ్ల, రాజముద్ర న్యూస్:** చేవెళ్ల మండలం అల్లవాడ అనుబంధ గ్రామమైన జాలగూడలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు బుధవారం విద్యుత్ ఏఈకి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో విద్యుత్ వైర్లు, స్తంభాలు ఒరిగిపోయాయని, కరెంట్ ఎప్పుడు వస్తుందో...ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్తులు కరెంట్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని విద్యుత్ ఎఈ కి మొరపెట్టుకున్నారు. గ్రామస్తుల ఇబ్బందులను గుర్తించి విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ అధికారులను కోరారు

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం




**బీర్కూర్, రాజముద్ర న్యూస్:** బీర్కూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఉత్సాహభరితంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకన్న మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను కూడా అలవరచుకోవాలని సూచించారు. పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు గత సంవత్సరాల్లో పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకి మంచి పేరు తెచ్చారని తెలిపారు. పలువురు విద్యార్థులు ఉన్నత మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఇంటర్, డిగ్రీ తదితర ఉన్నత విద్యలను అభ్యసిస్తూ వివిధ రంగాల్లో రాణిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువుల పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ భావోద్వేగంగా మాట్లాడారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల భవిష్యత్తు గొప్పగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి కృషి చేయడంతో పలు విద్యా, క్రీడా పోటీలలో కూడా విద్యార్థులు విజయాలు సాధించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమం చివరలో పదో తరగతి విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకన్న, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శివరాం, సర్పంచ్ ధర్మ తేజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రిపోటర్ పై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు




**షాబాద్, రాజముద్ర న్యూస్:** అక్రమంగా ఇసుక రవాణా (ఇసుక దంపు)ను ఫోటోలు చిత్రీకరించిన రిపోర్టర్ పై దాడికి యత్నించిన వ్యక్తిపై షాబాద్ పోలీసు స్టేషన్ లో కేసు అయింది. తేదీ 07 శనివారం రోజున చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని నాగర్ గూడ గ్రామం నుండి రుద్రారం వెళ్లే దారిలో పోతుగల్ గ్రామ రెవెన్యూ ఈసి వాగులో అక్రమ ఇసుక (డంపును) అటువైపుగా వెళ్తున్న రీపోటర్ ఫొటోస్ చితత్రికరించారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్నా వ్యక్తి సయ్యద్ అజ్జీమ్ తండ్రి సయ్యద్ ఖలీల్ టిజీ 12 ఎ 1772 నంబర్ గల కారుతో వెంబడించి, దాడికి ప్రయత్నించి, దుర్భాష లాడారు. రీపోటర్ వారి నుండి తప్పించుకుని, స్థానిక ఎమ్మార్వో, కార్యాలయంలో, షాబాద్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసారు. ఈ మేరకు షాబాద్ ఎస్ఐ శానం సతీష్ కుమార్ దర్యాప్తు చేసి, కేసు నమోదు చేశారు.

# ప్రతి గ్రామంలో మెరుగైన వైద్య సేవలకు కృషి





### చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

**షాబాద్, రాజముద్ర న్యూస్:** చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం రోజు షాబాద్ మండలం చందనవెల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో99 రోజుల ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన చేవెళ్ల శాసన సభ్యులు శ్రీ కాలే యాదయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ... చందనవెల్లి గ్రామ ప్రజలకు, నాయకులకు, ఆరోగ్య శాఖ సిబ్బందికి తన హృదయపూర్వక వందనాలు తెలిపారు. మన రాష్ట ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చెయ్యడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. మీ అందరితో కలిసి చందనవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమైన అంశమని, గ్రామ స్థాయిలోనే మంచి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో మన ప్రభుత్వం ఉందన్నారు. అందుకే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తూ, అవసరమైన డాక్టర్లు, సిబ్బంది, వైద్య సదుపాయాలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు . చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా తాను ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నాను అన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని, అందుకే ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పార్థసింహా రెడ్డి, అధికారులు, డాక్టర్ లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్త

# థ్యాంక్ యూ సీఎం సారు: పిడికిటి గోపాల్ చౌదరి

- కూకట్పల్లికి అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు
- రాబోయే రోజుల్లో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీకి కంచుకోట
- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో పార్టీ ని బలోపేతం చేస్తాం



**కూకట్ పల్లి, రాజముద్ర న్యూస్:** నల్లచెరువు అభివృద్ధి చేసి చూపెట్టి ప్రజల కలలను నెరవేర్చిన నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి. నల్ల చెరువు సుందరికరణతో పాటు ఆహ్లాదకరమైన పార్క్ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి ప్రజల మనసులు గెలిచిన సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిడికిడి గోపాల్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో అభివృద్ధి జరుగుతుంటే రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ హర్షం వ్యక్తం చేయడం ఆనందంగా ఉందని.. హైడ్రా కమిషనర్ ఎంతోమంది కోర్టులకు వెళ్లి ఇబ్బందులు పెట్టినా ప్రజల ఆరోగ్యాలు ముఖ్యమంటూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో కంకణం కట్టుకొని నల్లచెరువు సుందరీకరణ చేసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి ధన్యవాదాలు తెలుపమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కొడంగల్ తర్వాత కూకట్పల్లి ప్రజలను ఏనాడు మర్చిపోనని కష్టాలలో ఉన్నప్పుడు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసిన సమయంలో కూకట్పల్లిలో పార్టీలకు అతీతంగా ఓట్లు వేసి గెలిపించి నా వెంట నడిచారు. కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రిగా కూకట్పల్లి ప్రజలకు ఏ విధమైన అభివృద్ధి కావాలన్నా సహకరిస్తారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం గర్వంగా ఉందని రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఇదే పటిమతో కష్టపడి మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కానుకగా కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించడంలో ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిడికిడి గోపాల్ అన్నారు.

## భూదాన్ భూములను పేదలకు పంచాలి



- తెలంగాణ జన సమితి నేత గోపగాని శంకర్రావు

**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** పేద ప్రజలకు నివాస హక్కు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, భూదాన్ భూములను నిజంగా అర్హులైన పేదలకు కేటాయించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలోని వెలుగు మట్ల ప్రాంతంలో భూదాన్ భూములపై పేదలు నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేయడం అన్యాయమని ఆయన తీవ్రంగా విమర్శించారు. నేలకొండపల్లి భక్త రామదాసు ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భూదాన్ భూములుగా ఉన్న 62 ఎకరాల భూమి ప్రభుత్వానికి నేరుగా సంబంధం లేదని చట్టాలు, కోర్టులు పేర్కొన్నప్పటికీ పేదల ఇళ్లను కూల్చడం అర్థం కాని చర్యగా ఉందని అన్నారు. పేద ప్రజలు ఎన్నో కష్టాలు పడుతూ తమకు ఉన్న స్వల్ప వనరులతో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న సమయంలో వాటిని కూల్చివేయడం మానవత్వానికి విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పేద కుటుంబానికి కనీసం 100 గజాల స్థలం ఇవ్వాలని ముఖ్యమంత్రి మరియు జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే వినతిపత్రం అందజేశామని తెలిపారు. ప్రస్తుతం 70 గజాల భూమి ఇవ్వడం సరిపోదని, ఆ స్థలంలో కుటుంబానికి అవసరమైన విధంగా ఇల్లు నిర్మించుకోవడం చాలా కష్టమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా వెలుగు మట్లలో ఉన్న 62 ఎకరాల భూదాన్ భూమిని పేద ప్రజలకు కేటాయించాలని, ఈ విషయంలో ప్రభుత్వ జోక్యం లేకుండా సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని శంకర్రావు అన్నారు. హైదరాబాద్‌లో అమలవుతున్న హైడ్రా విధానం మాదిరిగానే ఖమ్మం జిల్లాలో కూడా పారదర్శకంగా వ్యవస్థ ఉండాలని పేద ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా కొన్ని రాజకీయ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి సమగ్ర సర్వే నిర్వహించి జిల్లాలో ఉన్న మిగులు భూములను గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలా చేస్తే నిజంగా భూమిలేని పేదలకు న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు మాదాస్ శ్రీను, మండల నాయకులు మందడి వెంకటేశ్వరరావు, వడ్లమూడి వెంకట్ రాములు, నామరపు అచ్చయ్య, బస్వరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**మేడిపల్లి, రాజముద్ర న్యూస్:**

మేడిపల్లి మండలంలోని జెడ్పిహెచ్ఎస్ మేడిపల్లి పాఠశాలలో విద్యార్థుల కోసం మాదకద్రవ్యాల దుర్వినియోగ నిరోధకంపై ఒక రోజు జిల్లా స్థాయి ఒరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జెడ్పిహెచ్ఎస్ మేడిపల్లి ప్రధానోపాధ్యాయులు, కోర్స్ కోఆర్డినేటర్ ఎల్. సత్యప్రసాద్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఈగల్ టీమ్ ఏసీపీ కె. సైదులు ప్రత్యేక అతిథిగా హాజరై మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు వివరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు వీటిపై అవగాహన పెంపొందించుకుని సమాజంలో మాదకద్రవ్యాల నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిసిడిఓ హేమలత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జి. విజయలక్ష్మి ఆర్పీగా వ్యవహరించారు. జిల్లాలోని 20 పాఠశాలల నుండి ప్రతి పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు ఈ ఒరియెంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాదకద్రవ్యాల నివారణ మార్గాలు, వాటి వల్ల కలిగే సామాజిక నష్టాలపై ఈ సదస్సులో కూలంకషంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్యప్రసాద్, ఈగల్ టీమ్ ఏసీపీ కె. సైదులు, జిసిడిఓ హేమలత, ఆర్పీ విజయలక్ష్మి , వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









ధర్మారం గ్రామములో ఈ రోజు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమములో బాగుగా 65 ఆవుకు మరియు 92 గేదెలలో తీకలు ఇవ్వడము జరిగింది ఈ కార్యక్రమములో గౌరవ ఉపసర్పంచ్ గారు , పశువైద్య సిబ్బంధి సవిత , పండరి , గణపతి మరియు రైతులు పాల్గోనాడం జరిగింది.

- ధర్మారం, రాజముద్ర న్యూస్

